www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 27 నవంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : విజయవాడలో ఈనెల నెల 27, 28 తేదీల్లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దగ్గిరాల అన్నపూర్ణమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నరుకూరు సెంటర్ లో జెక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో ఆశా వర్కర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు. కోడూరు పిహెచ్సి ఆశా వర్కర్లు, వరిగొండ పిహెచ్సి ఆశా వర్కర్లు పాల్గొన్నారు. సిఐటియు మండల గౌరవాధ్యక్షులు వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా సిఐటియు మండల అధ్యక్షులు ఎస్కే మస్తానమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మధుసూదనమ్మ, రేణుకమ్మ, విజయమ్మ, హేమ, శైలజ, చందన, కళ్యాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిన

మోడీ గో బ్యాక్..!

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన, ధర్నా - విభజన హామీలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించకుండా విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజల హక్కులను కాలరాసిన ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించే నైతిక హక్కును కోల్పోయారని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించకుండా, విభజన హామీలు అమలు పరచకుండా రాష్ట్ర ప్రర్యటనకు రావడాన్ని వ్యతిరేకిస్తూ నెల్లూరులో సిపిఎం నిరసన ర్యాలీ చేపట్టింది. తొలుత సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయం నుంచి మినీ బైపాస్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడ నిరసన, ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 2014లో చేసిన వాగ్దానాన్ని అనుసరించి పదేళ్లపాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి, విభజన చట్టం హామీలు అమలు చేసిన తర్వాతనే ఎపిలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రశ్నించకుండా వైసిపి, టిడిపి జనసేన పార్టీలు బిజెపికి భజన చేయడం విచారకరమన్నారు.విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు నిర్మాణాలు పూర్తి చేయడం వల్ల అనేక మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు వచ్చేవన్నారు. అమరావతిలో రాష్ట్ర రాజధాని నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నరేంద్ర మోడీ నేటికి నిర్మాణ పనుల అంశాన్ని తేల్చకుండా దాటవేయడం దారుణమన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ విభజించబడిన ఆంధ్రప్రదేశ్ అభివద్ధి కావాలంటే ప్రత్యేక హెూదా ఉండాలని, అనేక రకాల విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ కేటాయించడానికి విభజన చట్టంలో వివిధ రకాల అవకాశాలు పొందుపరచాలని నాడు పార్లమెంటులో నాటి పాలకులు పేర్కొన్నారని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చేందుకు 10 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇచ్చి , విభజన చట్టం హామీల అమలు చేస్తామని వాగ్దానం చేసిన నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. విభజన చట్టం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు,షేక్ మస్తాన్ బి,పి సూర్య నారాయణ, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, చంగయ్య, చిరంజీవి, సుబ్బమ్మ,పద్మ,శాఖ కార్యదర్శిలు అల్లంపాటి శ్రీనివాసరెడ్డి,నారాయణ పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ చేపడుతున్న సిపిఎం నాయకులు

ముత్తుకూరు సెంటర్‌లో..

విభజన హామీలను మరిచి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఎపికి ద్రోహం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సిపిఎం నాయకులు నిరసన చేపట్టారు. నెల్లూరు ముత్తుకూరు సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిర సనలో సిపిఎం జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం మోహన్ రావు, జిల్లా నాయకులు బత్తల కృష్ణయ్య, కట్టా సతీష్, కిన్నెర కుమార్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిన ప్రధాని

తిరుమల వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని ఆర్భాటంగా వాగ్దానం చేసిన దేశప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నరేళ్లలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు విమర్శించారు. ఆదివారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ముత్తుకూరు రోడ్డు సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీనీ చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలియజేశారు. అనంతరం మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హామీలు అమలు చేయక పోయినప్పటికీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని 32 మంది పోరాటం చేసి , ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ చేసేందుకు కుటిల ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. ఇటువంటి పనులు చేసిన దేశ ప్రధాని రాష్ట్ర పర్యటనకు రావడం ఎంత వరకు న్యాయమని, ప్రజలు ఈ పర్యటనను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారన్నారు. దేశ ప్రధానికి చిత్త శుద్ధి ఉంటే విభజన చట్టాన్ని అమలు చేయాలని, విభజన సమయంలో చేసిన హామీలు అమలు చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని, రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోర్టులను, విశ్వవిద్యాలయాలు ఏర్పాటుకు నిధులు విడుదల చేయాల న్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మెహన్‌రావు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య, నాయ కులు కట్టా సతీష్, కిన్నెరకుమార్, కొండా ప్రసాద్, అజీజ్, బి.నాగేశ్వరరెడ్డి ఉన్నారు.

కందుకూరులో సిపిఎం నిరసన

ప్రజాశక్తి -కందుకూరు : మోడీ గో బ్యాక్ అంటూ నినదిస్తూ ఆదివారం కందుకూరు పట్టణంలోని అంకమ్మ తల్లీ దేవాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం కందుకూరు నియోజక వర్గ నాయకులు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2014 ఏప్రిల్ 30వ తేదీన తిరుపతి సభలో ప్రత్యేక హోదా ఇస్తానని, విభజన హామీలు అమలు చేస్తాననివాగ్ధానం చేశారన్నారు. తొమ్మిదేళ్ల గడచినా వాగ్ధానం అమలు చేయలేదన్నారు. మాట తప్పిన ప్రధానిగా చరిత్ర పుటల్లో మిగిలిపోయారని విమర్శించారు. రామాయపట్నంలో మేజర్ పోర్టు ఊసే లేదన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీని పల్లెత్తు మాట మాట్లాడకుండా రాష్ట్రంలో ఉన్న వైసిపి టిడిపి, జనసేన మోడీ దగ్గర మోక రిల్లడం సిగ్గుచేట న్నారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, సిపిఎం నియోజకవర్గ నాయకులు జీవీబీ కుమార్, దాసరి రామ్మూర్తి,డి. ఎంరాయుడు, టి.వెంకటరావు,పి.వి రామారావు, మెడబలిమి ప్రసాద్, పద్మావతి, శ్రీను, సామాజిక ఉద్యమ నేత, పాలేటి కోటేశ్వరరావు ఉన్నారు.

నెల్లూరుకు తలమానికంగా 'నగరవనం'

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు

నగరానికి తలమానికంగా అటవీశాఖ అన్ని మౌలిక సదుపాయాలతో నగరవనం తీర్చిదిద్దుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలం, కొత్తూరు సమీపంలో అటవీశాఖ నిర్మించిన నగరవనంను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కాలినడకన నగరవనంలో తిరుగుతూ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం నగరవనంలో మొక్కలు నాటారు. అటవీ శాఖ ద్వారా చేపట్టిన పనులను జిల్లా అటవీ శాఖ అధికారి చంద్రశేఖర్ మంత్రికి వివరించారు. ప్రకతి ప్రేమికులను ఆకర్షించే విధంగా ప్రతి ఒక్కరు ఉత్సాహంగా, ఉల్లాసంగా నగరవనాన్ని దర్శించే విధంగా అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. నగరం కాంక్రీట్ జంగిల్ గా మారిన పరిస్థితుల్లో ప్రకతిని ఆస్వాదించడానికి, నగరవాసులకు పరిసర ప్రాంత ప్రజలకు ఈ వనం పెద్ద ఊరట కలిగిస్తుందన్నారు.

145 హెక్టార్లలో నిర్మించిన ఈ నగర వనం పనులు సుమారుగా 90 శాతం పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి , అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లాలోని ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు,చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ తదితరులను ఆహ్వానించి త్వరలో ప్రారంభోత్సవం చేసుకోనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డీఎఫ్ఓ చంద్రశేఖర్ తో పాటు రేంజ్ అధికారులు మాల్యాద్రి, రవీంద్రబాబు, మహేశ్వర్ రెడ్డి, మోహన్ రావు ఉన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్, చైతన్యపురి కాలనీలో టిడిపి కార్యాలయాన్ని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక యువకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ డివిజన్‌లో టిడిపి కార్యాలయం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, స్థానిక కార్పొరేటర్ చెక్క అహల్య, టిడిపి నాయకులు చెక్క సాయి సునీల్, రఘురాం యాదవ్, మాలేపాటి వెంకటేశ్వర్లు నాయుడు, తోట శోభారాణి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు సుందర రామి రెడ్డి, సురేష్ రెడ్డి, తోట దామోదర్, రాజశేఖర్, మునిశేఖర్ నాయుడు, రాజేష్, సుబ్బన్న, ఆలూరు వెంకటేశ్వర్లు చౌదరి, కే.ఆర్. నాయర్, పుష్పరాజ్, వెంకటేశ్వర్లు రెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయులపై కక్షసాధింపు సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు :ఉద్యోగుల సమస్యలపై నిరసన గళం వినిపిస్తున్న ఉపాధ్యాయులపై సదరు సమస్యలపై స్పందన చూపకపోగా ప్రభుత్వం అకారణంగా కక్ష సాధింపుకు చర్యలకు పాల్పడుతుందని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాటకం తిరుమలయ్య ఓ ప్రకటనలో ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 3నుంచి 10తరగతులకు సంబంధించి వర్క బుక్స్, నోట్‌బుక్స్‌సరిగా లేవని ఏదో చిన్న చిన్న కారణాలను చూపించి ఉపాధ్యాయులకు ఛార్జ్ మెమోలు జారీ చేస్తూ వారి ఆర్థిక మూలాలపై ప్రభుత్వం దెబ్బకొడుతుందన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులపై వేధింపులను ఆపాలని, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.

టిడిపిలో చేరిన వారితో ఇంటూరి

టిడిపిలో పలవురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీలోని పెద్దపల్లెపాలెం గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాల వారు ఆదివారం వైసిపి నుంచి టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన తంబు రాము, కొక్కిలిగడ్డ వెంకయ్య, కొక్కిలగడ్డ వెంకటస్వామి, గొల్లపోతు సుబ్రహ్మణ్యం పార్టీలో చేరగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. నాగేశ్వర రావు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వారికి పార్టీలో తగిన గుర్తింపు, ప్రాధా న్యత ఉంటుందని హామీ ఇస్తూ... రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కషి చేయాలని సూచించారు. గ్రామ పార్టీ నాయకులు గొల్లపోతు యానాది ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా పట్టణ పరిధిలోని శామీరపాలెం గ్రామానికి చెందిన ముప్పరాజు సుభాని కుటుంబానికి సిఎం సహాయనిధి ద్వారా రూ 5,00,000 చెక్కును ఎంఎల్ఎ ఎం మహీధర్ రెడ్డి చేతుల మీదగా ఆదివారం లబ్ధి దారునికి అందజేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడు తూ అనారోగ్యం భారీన పడటంతో వైద్య ఖర్చులు నిమిత్తం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి కి ఆర్థిక సహాయం చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

'మాగుంట' సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలు మాజీ ఎంపి మాగుంట సుబ్బరామరెడ్డి జయంతి కార్యక్రమం కందుకూరు పట్టణ వైసిపి యువ నాయకులు రహీం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ సుబ్బరామ రెడ్డి పార్టీలకు అతీతంగా ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కరీముల్లా, జాకీర్, డాక్టర్ రాయ్, అమ్మనబ్రోలు రహీం, నయీమ్ భాష పాల్గొన్నారు.

ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని కె.ఎన్.ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాలలో 75వ ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం 10 ఆంధ్ర నేవల్ ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు బీ.వీ నగర్ లోని నిర్మల్ హదయ్ మదర్ తెరిసా వద్ధాశ్రమంలో వద్ధులకు పండ్లను ఎన్‌సిసి క్యాడేట్లచే పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిటైర్డ్ ఆఫీసర్ సివి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాలి : కాకాణి

ప్రజాశక్తి -నెల్లూరు : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్రం అనంతరం 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని స్వీకరించి ఆమోదించగా, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని నవంబర్ 29ని దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించిన అతిపెద్ద రాజ్యాంగంతో భారతదేశం తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేస్తూ, దేశాన్ని అభివద్ధి పథంలో పయనించేలా రాజ్యాంగాన్ని మనకు అందించిన అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆ మహనీయునికి నివాళిగా, ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉండేలా విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఉన్నారు.

అధికారుల ప్రతిజ్ఞ

భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిల బడిందంటే దానికి కారణం భారత రాజ్యాంగమేనని, భారతదేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవించడానికి రాజ్యాంగం పీఠికలో పేర్కొన్న అంశాలే ప్రధాన కారణమని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, అధికారులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజు అని, 2015 నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రభుత్వం తీర్మానిస్తూ గజిట్ రూపంలో ప్రచురించడం జరిగిందని, అప్పటి నుండి నవంబర్ 26నా భారత రాజ్యాంగ దినోత్స వాన్ని నిర్వహించుకోవడం జరుగు చున్నదన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిసిసి సభ్యులు తలారి బాలసుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన నగరంలో ని విఆర్ సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని కి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బాలసుధాకర్ మాట్లాడుతూ నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

కందుకూరు : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత భారత పౌరులు అందరిపై ఉందని ఎంఎల్ఎ మానుగుంట మహిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తన కార్యాలయంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆయన భారత రాజ్యాంగ పితామహుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాం గంలో అనేక అంశాలను పొందు పరిచారన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, కోటపూరి శీను, దాసరి ప్రమోద్, షేక్ మున్నా, చుండూరి శీను, దార్ల శీను, షేక్ సలాం, షేక్ రూబీ, ఫిరోజ్, కరిముల్లా, సయ్యద్, తన్నీరు రాజశేఖర్, పిరతల బాలాజీ ఉన్నారు.

కందుకూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

అంబేద్కర్ రాజ్యాంగం అజేయమని రాజ్యాంగ హక్కుల అమలుకు పోరు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రం పేర్కొన్నారు. కందుకూరులో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఆదివారం దళిత నేత పాలేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత ఉద్యోగ నాయకులు పాలేటి కోటేశ్వరరావు, బిర్లా చెన్నయ్య ధార అంజయ్య మాను రవి వడ్డీముక్కల సురేష్ ఉన్నారు.



కందుకూరులో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి -పొదలకూరు :పొదలకూరు మండలంలో కార్తిక పౌర్ణమి వేడుకలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. ఆలయాలన్ని ఆధ్యాత్మిక శోభతో శోభాయమానంగా విరాజిల్లు తున్నాయి. పట్టణంలోని చోళులు కాలం నాటి పురాతన శివాలయానికి కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు.స్వామి వారికి ప్రత్యేక భిషేకాలు,పూజలు చేశారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని శివాలయాలన్నీ భక్త జనంతో కిటకిటలాడాయి.

నెల్లూరు : నగరంలో ఇరుకళ పరమేశ్వరి దేవస్థానం వద్దనున్న నెల్లూరు చెరువు గణేష్ ఘాట్ నందు ఆదివారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సింహపురి కార్తీక దీపోత్సవం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా కార్తిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఉదయం నుంచి గోపూజ అరుణాచలేశ్వర స్వామి వారి తాత్కాలిక విగ్రహం ప్రతిష్ట రుద్రాభిషేకాలు రుద్ర హెూమం, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఇంటూరి

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపుతాం.. మీ అభివృద్ధి బాధ్యత తనది అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మామీ 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని 12వ వార్డు ముత్తరాసిపాలెంలో ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు నాయకులు పంది పోతురాజు, మోసంగి కోటేశ్వరరావు, రుద్రబోయిన పోతురాజు, కొండెబోయిన శ్రీనివాసులు, బాలిబోయిన తిరుమలరావు, శ్రీనివాసులు, రాజు, కష్ణంరాజు, శ్యాంప్రసాద్, చంద్ర, మీసాల రామకష్ణ, రుద్రబోయిన రాజు, రుద్రబోయిన తారక్, బైనీడి నరేష్, మోసంగి ప్రసాద్, కొంగల సాయిప్రకాష్, పంది రామారావు, బైనీడి రమేష్, పోతురాజు వెంకటేశ్వర్లు, యల్నాటి శివ, బొప్పిడి బ్రహ్మయ్య, రామారావు పాల్గొన్నారు.

జనం మధ్య ఇంటూరి

టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఎలాంటి హంగు, ఆర్భాటలు లేకుండా ప్రజలతో కలిసి అడుగులు వేస్తున్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన 12వ వార్డులో ప్రచారం నిర్వహించారు. అనంతరం అక్కడే రోడ్డు పక్కన ప్రజలతో కలిసి టిఫిన్ చేశారు. తనకు కుటుంబం కాదు.. నేను సాదాసీదా మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన వాడినని.. ఇలా నలుగురితో కలిసి తినడమే తనకు ఇష్టమని పేర్కొన్నారు. అందరిని పలకరిస్తూ ప్రచారం చేపట్టారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడులో మీరు మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం యూటిఎఫ్ ఉలవపాడు మండల శాఖ ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా కార్యదర్శి మురళీకష్ణ, ఎన్నికల పరిశీలకులుగా వ్యవ హరించారు. ఉలవపాడు మండల శాఖ అధ్యక్షులుగా సింగోతి జాలయ్య, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి వెంకటేశ్వర్లు ఏకగ్రీవం ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న యుటియఫ్ నాయకుడు

జాలయ్య (అధ్యక్షులు)

అన్నదానం మిన్న

ఉలవపాడు : కరేడులో అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం మాలధారణ వేసిన అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం "అన్న సంతర్పణ" జరిగింది. వైఎస్‌ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి, భార్య శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు గ్రామస్తులు , ఉపాధ్యాయులు ఉన్నారు.

నూతన భవన నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రతిష్టాత్మక ఆరాధ్య దైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన భవనం నిర్మించేందుకు తమ వంతు కృషి చేస్తానని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గండిపాలెం రోడ్డు మార్గంలోని అంబేద్కర్ భవనాన్ని ఆయన పరిశీలించి నూతన భవనం నిర్మించేందుకు నిధులు తీసుకువచ్చి నిర్మాణ పనులు చేపడతామన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం అందించే ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన రాజ్యాంగం మనదని ఆయన కొనియాడారు. ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు అందించిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు, జెసిఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వెంగళరెడ్డి సుధాకర్, రాజారెడ్డి, ఇత్తడి రమణయ్య, పెంచలయ్య, బాల గురవయ్య, బేరి భాస్కర్‌రెడ్డి, ఉప్పుటూరు హరి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని చోడవరం గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బి సింగయ్య ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, సొసైటీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

బిఎంఆర్ గ్రూపునకు ఎక్సలెన్సీ అవార్డు

ప్రజాశక్తి-కావలి : భారతదేశంలో రొయ్యల పరిశ్రమను ప్రోత్సహించడంలో గణనీయమైన ప్రభావిత చేసినందుకు, విశిష్టమైన సహకారాలు అందించడమే కాక అసమానమైన నైపుణ్యానికి గుర్తింపుగా బి.ఎం.ఆర్. గ్రూపుని అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ (రొయ్యలు)తో సత్కరించారు. బివిబి ముంబైలోని ఏషియన్ సీఫుడ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ అవార్డును ఎం.పి. బీద మస్తాన్ రావు కుమార్తె బి.ఎం.ఆర్. గ్రూప్ డైరెక్టర్ బీద మాధురికి, ఎపి ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం అందజేశారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో కాలేరుగుంట గిరిజనులకు ఆదివారం బిర్యానీ పాకెట్స్ అందించారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్.ఫనీబాషా మాట్లాడుతూ విశ్వదయ బాలికల ఉన్నత పాఠశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించి మంచిపేరు సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి షేక్.మీరా సాహెబ్ అని ఆయన జ్ఞాపకార్థం (20వ వర్ధంతి) సందర్భంగా ఆయన మనవడు షేక్.నౌషాద్ దాతృత్వంతో నిర్వహించడం అన్నదానం చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ సలహాదారులు చేవూరు.ప్రభాకర్, సంస్థసభ్యులు షేక్.వాసీబాషా, అంచిపాక.హజరత్తయ్య, జాగర్లపూడి. సాయికిషన్ తదితరులు సేవలందించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-విడవలూరు : గ్రామంలోని ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వం పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన విడవలూరు సచివాలయంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో ఉపాధి హామీ పనులు సక్రమంగా కల్పించడం లేదని పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌కు వారికి పని కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాపోటీల కోసం రిజిష్ట్రేషన్లు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో 15ఏళ్ల పైబడిన యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో క్రికెట్ వాలీబాల్ కబడ్డీ ఖోఖో బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తుందని ఎంపిడిఓ వెంకటసుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రీడల కోసం 27వ తేదీ నుండి బోగోలు మండలంలోని అన్ని సచివాలయాలలో రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతున్నాయి. ఈ రిజిస్ట్రేషన్లు బయట గానీ సచివాలయంలో గానీ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

పేదల ఆర్థికవృద్ధికి మళ్లీ జగనన్న కావాలి

ప్రజాశక్తి-కొడవలూరు : పేదలు ఆర్థికంగా ఎదగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైసిపి నేతలు కోరారు. కొడవలూరులో ఎకెకె జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగి ప్రజలంతా బాగుండాలంటే జగనన్నను మళ్లీ సిఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నీలి నాగేశ్వరరావు, కుప్పాల నాగేశ్వరరావు, నక్కా చిన్న వలంటీర్ రఫీ పాల్గొన్నారు.

టిడిపి క్లస్టర్ సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో 1వ, 3వ క్లస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి సుబ్బానాయుడు మాట్లాడుతూ "బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిబూత్‌లో ఉన్న స్థానిక సమస్యలు, వైసిపి అవినీతి గురించి ప్రజలకు వివరించాలని, టిడిపి మేనిఫెస్టోని ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను వారికి అందించాలని తెలియజేశారు. తదుపరి 1వ క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రకటించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యకి శాలువతో సత్కరించారు. ఆదివిధంగా "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని ముందంజలో ఉండే విధంగా చర్యలు చేపడుతున్న క్లస్టర్ ఇన్‌ఛార్జిలు మన్నవ రవీంద్రనాథ్, గుత్తికొండ కిషోర్ బాబుకు, జ్యోతి బాబూరావుకు, పట్టణ పార్టీ యువత అధ్యక్షులు కావేటి శివకుమార్, పట్టణ ఎస్‌సిసెల్ అధ్యక్షులు అక్కిలగుంట సూర్యప్రకాష్, రావూరు పట్టణ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నెలకొల్లెటి కల్యాణికి, బూత్ ఇంఛార్జ్ పిలిమిట్ల సుబ్రహ్మణ్యంలకు శాలువాలతో సత్కరించారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌ఛార్జిలతోపాటు యూనిట్, ఇన్‌ఛార్జులు, బూత్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి

ప్రజాశక్తి-కావలి : తాగునీటి దాత, విద్యాదాత, పేదల పాలిట పెన్నిధి మాగుంట సుబ్బరామిరెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆదివారం మాగుంట కుటుంబ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్.టి.సి. బస్టాండ్ ఎదుట ఉన్న మాగుంట సుబ్బరామి రెడ్డి విగ్రహం వద్ద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో షేక్.రఫీఖ్, నగ్గ శ్రీనివాస కిరణ్, తిరువీధి ప్రసాద్, కలికి శ్రీనివాసులు రెడ్డి, ఐసాని పెంచలయ్య, కలువకూరు సుగుణ కుమార్ రెడ్డి, దామిశెట్టి సుధీర్ నాయుడు, అమరా వేదగిరి సుబ్బారావు గుప్తా, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, కనపర్తి రాజశేఖర్, తోట శ్రీహరి, ఇంటూరి శ్రీహరి, నాయక్ రసూల్, పుత్తూరు నాగఫణి, దస్తగిరి బాషా, షేక్ మొహమ్మద్‌రాఫిక్, మదు, మురళీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మాజీ ఎంపి, ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు మాగుంట సుబ్బరామిరెడ్డి 76వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని చౌకచర్ల గ్రామంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు చౌకచర్ల పల్లిపాలెం కాలనీలో ఉదయం నుండి విద్యుత్తు లేకపోవడంతో అద్దేగానికి చెందిన ఎ.నరసింహారావు (35) ప్రయివేటు విద్యుత్ పనులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. విద్యుత్ మినీ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించేందుకు విద్యుత్ స్తంభం ఎక్కి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామంలో లైన్‌మెన్ అందుబాటులో లేకపోవడంతో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

పురుగు మందుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జెడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ఆదివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్, భూసార పరీక్షలు, నానో యూరియా నానో డిఏపి వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. గరుడ ఏజెన్సీస్ విజయవాడ వారు డ్రోన్ ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారి ఎలా చేయాలో చూపించారు. ప్రభుత్వం వారు 40శాతం సబ్సిడీపై డ్రోన్ అందజేస్తున్నారని, కావాల్సిన రైతులు సమీప ఆర్‌బికేలలో సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మధుసూదన్ రావు, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య

ముఖాముఖి



ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరూ వారి ఆరోగ్యాలపై జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా, వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాల దృష్ట్యా మంచు ప్రభావం అధికం అయ్యేందుకు అవకాశం ఎక్కువగా ఉంది. అంతే కాకుండా వాతావరణ ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవిస్తున్నాయి. చలికాలంలో సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్లు సైతం జిల్లాలో విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ఈ చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మాటల్లోనే..

ప్రశ్న. జిల్లాలో చలి తీవ్రత ఇప్పుడిప్పుడే పెరుగుతుంది. ఉదయం 8 గంటల వరకు మంచు ఎక్కువగా కురుస్తుంది. ఈ సీజన్‌లో వైరల్ ఫీవర్లు, డెంగీ జ్వరాలు వంటివి వచ్చే అవకాశాలున్నాయి. వీటిని నివారించేందుకు ప్రజలు ఎటువంటి చర్యలు తీసుకోవాలి..?

జవాబు. ఈ చలికాలంలో వైరల్ ఫీవర్లు, డెంగీ జ్వరాలు విజృంభించేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయి. కారణం ఇటీవల కాలంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. ఈ వర్షాల వల్ల నీరు కలుషితం కావడమే కాకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచిన కారణంగా విషజ్వరాలకు కారణమైయ్యే దోమలు పెరిగేందుకు అవకాశం ఉంది. ఈ జ్వరాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఫీవర్ సర్వేలు నిర్వహజస్తున్నాం. ఫీవర్ సర్వేలో జ్వరపీడితుల సంఖ్య నమోదైన ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్సలు అందజేస్తున్నాం. ఈ సీజన్‌లో వైరల్, డెంగీ జ్వరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రజలు కాస్త అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంది. నిల్వ చేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకుండా వేడిగా ఉన్న వాటిని మాత్రమే తీసుకోవాలి. దోమతెరలు విధిగా వాడాలి. ఒకటి రెండు రోజుల కంటె ఎక్కువగా జ్వరం, ఫ్లూ వంటి అనారోగ్య సమస్యతో బాధపడుతుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించి సలహా మేరకు వ్యాధి నిర్థారణ పరీక్షలు చేసుకొని మందులు వాడుకోవాలి.

ప్రశ్న. ఈ చలికాలం ప్రజలు ఎటువంటి వ్యాధలతో బాధపడుతారు. వాటి నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. ఈ కాలంలో మంచు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దానివల్ల ఆస్తమా, శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న వారు జాగ్రత్తగా వ్యవహరించాలి. కాచి వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలి. ఈ కాలం చిన్నారులు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతుంటారు. వీరిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో ఉపిరితిత్తుల సమస్య ఉత్పన్నమవుతుంది. వృద్ధులు, పిల్లలు గట్టిగా దగ్గి గల్లను బయటకు తీసుకొచ్చే శక్తి లేకపోవడంతో ఊపిరి తిత్తుల్లో గళ్ల చేరి ఇన్‌ఫెక్షన్ అధికమై తీవ్ర అనారోగ్యానికి గురికావాల్సి వస్తుంది. చల్లటి గాలుల వల్ల ఆస్తమా సమస్యతో బాధపడుతున్న వారి శ్వాసకోశ నాళాలు కుంచుకుపోవడంతో ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. ఈ పరిస్థితుల్లో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా, నిర్లక్ష్యం చేసినా ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుతం జిల్లాలో కోవిడ్ కేసులు సంఖ్య పెరుగుతుంది. కోవిడ్ వైరస్ శ్వాసకోశ సంబంధిత వ్యాధి కావడంతో ప్రజలు కఠినతరమైన నియమాలు పాటించాల్సి ఉంది. వృద్ధులు మార్నింగ్ వాకింగ్ పేరుతో మంచు కురిసే సమయంలో ఆరుబయట తిరగటం మానుకోవాలి. మప్లర్లు, స్వట్టర్లు వాడుకోవాలి. పిల్లలను ఆరుబయట తిప్పకుండా జ్వరం, ఫ్లూ వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. చలికాలం వృద్ధులకు గుండె పోటు వచ్చే అవకాశం ఉంది. శరీర ఉష్ణోగ్రత తగ్గిన సమయంలో రక్తనాళాలు కుంచుకు పోతాయి. ఈ సమయంలో రక్తప్రసరణలో తీవ్ర అంతరాయం కలుగుతుంది. చలి కాలంలో అతిగా భోజనం చేయకుండా వీలైనంత తక్కువగా, ఎక్కువ సార్లు భోజనం చేయడం శ్రేయస్కరం.

ప్రశ్న. వృద్ధులు, పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందించేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. రోగ నిరోధక శక్తి తగ్గిన సమయంలో అనారోగ్య సమస్యలు ఒక్కసారిగా బహిర్గతం అవుతాయి. ఈ సీజన్‌లో ఎక్కువగా శ్వాసకోస సంబంధిత వ్యాధులు బయట పడతాయి. శ్వాసకోశ నాళాల సామర్థ్యాన్ని కోల్పోవడంతో వైరస్ సులువుగా శరీరంపై దాడి చేస్తాయి. ఇమ్యూనిటీ సిస్టమ్‌ను పెంచుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. పోషక విలువల కూడిన ఆహారం తీసుకోవడం ఎంతో ఉపయోగకరం.

ప్రశ్న. జిల్లాలో పలు స్కానింగ్ సెంటర్లలో పిసిపిఎన్‌డిటి చట్టాన్ని అతిక్రమించి లింగనిర్థారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలు మీ దృష్టికి వచ్చాయా..?

జవాబు. జిల్లాలో పిసిపిఎన్‌డిటి చట్టం పటిష్టంగా అమలు జరుగుతుంది. ఈ చట్టం అమలు తీరును పరిశీలించేందుకు క్రమం తప్పకుండా జిల్లా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరుగుతున్నాయి. అంతే కాకుండా వారంలో రెండు మూడు రోజులు క్రమం తప్పకుండా జిల్లాలోని ప్రయివేట్ వైద్యశాలలను, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేస్తున్నాం. ఈ తనిఖీల సమయంలో రిజిస్టర్లు పరిశీలన చేస్తున్నాం. వాస్తవానికి ప్రయివేట్ వైద్యశాల నిర్వహించాలన్నా, స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలన్నా ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేసే సమయంలో ఈ అనుమతులు ఉన్నాయా లేవా పరిశీలిస్తున్నాం. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలకు నోటీసులు అందజేస్తున్నాం.

ప్రతిజ్ఞ చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

నోటీసులను వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లాలో 54మంది ఉపాధ్యాయులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాల రాఘవయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఆవరణంలో యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎంపికకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులను షోకాజ్ నోటీసులతో భయభ్రాంతులకు గురి చేయడం మంచి పరిణామంకాదని తెలిపారు. ఉపాధ్యాయులకు ఇంతవరకు రావాల్సిన పిఆర్‌సి అరియర్స్ డిఎ అరియర్స్‌ను వెంటనే చెల్లించాలన్నారు. పిఆర్‌సి ప్రకటించినందువల్ల 27శాతం ఐఆర్ ప్రకటించి ఇచ్చిన 117జిఒతో ప్రాథమిక విద్య నిర్వీర్యం అవుతుందని తెలిపారు. మూడు నాలుగు ఐదు తరగతులను వచ్చే ఏడాది ప్రాథమిక పాఠశాలకే పంపాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా మున్నా అధ్యక్షులుగా హనీఫ్ ప్రధాన కార్యదర్శిగా ఫణిరాజ్ కోశాధికారిగా ఉదయ్‌ను ఎన్నుకున్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, రాష్ట్రకౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, సీతారామపురం మండల అధ్యక్షులు భోగ్యం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రంతు జానీ, ఏడుకొండలు, నాగయ్య,అంజాద్,గౌస్‌బాషా,వాణి, తదితరులున్నారు.

బిఎల్‌ఒలతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-సంగం : తహశీల్దార్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత బిఎల్‌ఒలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను బిఎల్‌ఒలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీ ల్దార్ నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్‌లు ప్రవీణ్ కుమార్, అశోక్‌కుమార్, ఆర్ఐ రాజనారాయణ పాల్గొన్నారు.

'సంయుక్త' ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రవి నర్సింగ్ హోమ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంల సహకారంతో శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో ఆదివారం 7వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం జి.వంశీ, బి.శ్రీనాథ్, జి.హజరత్, ఐ.శివరఘునాథ్, బి.భాగ్యరాజ్, జి.అనీల్ కుమార్, ఎన్.నరేష్, ఎమ్.సుజన్, టి.శివకుమార్, ఎమ్.క్రిష్ణకిశోర్‌ల దాతృత్వంతో చేపట్టారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ నక్కా.రేవంత్, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎమ్.మాల కొండయ్య ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఎం.ఉమాచంద్, డాక్టర్ నక్కా రేవంత్, డాక్టర్ ఇ.వెంకటేష్ పాల్గొని వైద్యసేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో సంయుక్త సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, మాలకొండయ్య, డైరెక్టర్లు జి.రమణారెడ్డి, కరస్పాండెంట్ బి.అశోక్, సంస్థ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, జి.కళ్యాణి, పి.వి. సాయితేజ, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్. ఖాదర్‌బాషా, నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నుండి కామయ్య, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సాయి, హరినారపరెడ్డి, తోట.వెంకటేశ్వర్లు, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, శ్రీచైతన్య డిగ్రీ కళాశాల, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని వలంటీర్స్‌గా సేవలు అందించారు. కార్యక్రమానికి అనునిత్యం శ్రమిస్తున్న వైద్య శిబిరం కమిటీ సభ్యులను అభినందించారు. తదుపరి 8వ వైద్య శిబిరం జనవరి 4న ఆదివారం 28వ తేదీన శ్రీనివాస జూనియర్ కళాశాలలో జరుగుతుందన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విడవలూరు : విడవలూరు హైస్కూల్‌లో ఆదివారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల నూతన కమిటీ ఎన్నికైంది. ఈ కౌన్సిల్‌లో ఉపాధ్యాయులపై ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమించాలని తీర్మానం చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మైపాటి శీనయ్య, ప్రధాన కార్యదర్శిగా టి.విశ్వనాథ్, ఉపాధ్యక్షుడుగా సిహెచ్.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా టి.మధుసూధన రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయ కుమారి, ఎంసి అచ్చయ్య ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎం.మస్తానయ్య, మండల మాజీ అధ్యక్షుడు తుళ్లూరు గోపాల్ తదితరులున్నారు.

విభజన హామీలు నెరవేర్చని ప్రధాని మోడీ

నిరసన ధర్నా చేపడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్ర రాష్ట్ర విభజన హామీలను, తిరుమల సాక్షిగా ప్రధాని ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటన చేయడానికి అర్హత లేదని సిపిఎం పేర్కొంది. తిరుమలకు ప్రధాని వస్తున్న సందర్భంలో గోబ్యాక్ నరేంద్ర మోడీ అంటూ ఆత్మకూరులో ఆదివారం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కౌలు రైతు జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గతంలో తిరుమలకు వచ్చిన సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సాక్షిగా విభజన హామీలు జరుపుతామని, ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి నామం పెట్టిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. ఎపిరైతు సంఘం ఆత్మకూరు మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 10సంవత్సరాల క్రితం రాష్ట్రాన్ని విడదీసి రాష్ట్రానికి కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా చట్టం చేసినప్పటికీ, వాటిల్లో ఏఒక్కటీ అమలు చేయని ప్రధాని నరేంద్రమోడీ ఈ రాష్ట్రానికి వచ్చే అర్హత లేదని దుయ్యబట్టారు. ఇప్పటికీ హామీలు నెరవేర్చని నరేంద్ర మోడీకి ఆంధ్రాలో అడుగు పెట్టే హక్కు లేదన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్‌పరం చేస్తూ, అలాగే కృష్ణపట్నం పోర్టు, ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటుపరం చేస్తూ రాష్ట్రానికి విభజన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.నాగేంద్ర మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ అప్పటి పార్లమెంట్లో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండి ప్రత్యేక హోదా ఇస్తామని హామీనిచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రికి వచ్చి ప్రత్యేక హోదాను ప్రత్యేక ప్యాకేజీగా మాట్లాడుకున్నారని విమర్శించారు. తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్ రెడ్డి సిఎం అయ్యారని, ప్యాకేజీ లేదు.. ప్రత్యేక హోదా లేదు.. అటువంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య, వాగాల శ్రీహరి, సాలారుద్దీన్, పేమల వెంకటయ్య, మహబూబ్ బాషా, ఎస్ఎఫ్ఐ కన్వీనర్ ఖాదర్ బాషా తదితరులున్నారు.

ప్రజాశక్తి - కావలి రూరల్ : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతికి వస్తున్న సందర్భంగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ప్రధానమంత్రి గోబ్యాక్, గోబ్యాక్, అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్ర ప్రజలకు ద్రోహం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలు 10 సంవత్సరాల ప్రత్యేక హోదా, రాజధానికి ప్రత్యేక నిధులు, విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, కేంద్ర ప్రభుత్వ ఇస్తామన్నా ఎయిమ్స్ కాలేజీలు, ఏ ఒక్కటీ కూడా ఇప్పటివరకు ప్రధానమంత్రి అమలు చేయలేదని రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేశాడని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను విశాఖస్టీల్ ప్లాంట్, జిల్లాలోని విద్యుత్ థర్మల్ ప్లాంటుతోపాటు ఇంకా అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రానికి అన్ని విధాలుగా ద్రోహం చేసిన నరేంద్ర మోడీకి ఆంధ్ర రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తామన్న విభజన హామీలను అమలు పరచుకునేందుకు ప్రజలు పోరాటాలు చేయాలని, రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ బిజెపి ఓడించాలన్నారు. బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలో వత్తాసు పలుకుతున్న వత్తాసు పలుకుతున్న పార్టీలను కూడా ప్రజలు ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పి.మహేష్, రెవల్ ఈస్ట్ నారి సోషలిస్ట్ పార్టీ నాయకులు కోసల రవికాంత్, సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు, బోగిశెట్టి కిష్టయ్య, కె.చెన్నయ్య, ఎస్‌కె అమీర్ భాషా, సిఐటియు నాయకులు కె.జాన్, మేడ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలి రూరల్‌లో..

పలుచోట్ల రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంబేద్కర్ ఆశయాలన కొనసాగించాలని అంబేద్కర్ ఇండియా మిషన్ ఆత్మకూరు డివిజన్ కన్వీనర్ జూకంట కొండయ్య ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ పట్టెడ మురళి పాల్గొన్నారు. కార్యక్రమంలో డివిజన్ గౌరవాధ్యక్షులు పాణ్యం పెంచలయ్య, డివిజన్ కోకన్వీనర్ ఉదయగిరి సుధాకర్, ఆత్మకూరు మండల అధ్యక్షులు హజరత్తయ్య, మండల కన్వీనర్ రజనీ, మండల కోకన్వీనర్ కల్లు అశోక్, డివిజన్ సభ్యులు కోలా పెంచల కుమార్, శేషాద్రి, పెంచల రావు, ఎ.శ్రీకాంత్, మనోజ్, ప్రభు కుమార్, బాలంకయ్య, ప్రవీణ్, మహేష్, నరసింహరావు, కొండయ్య, ప్రసాద్, నీరజ్, రవివర్మ, వెంకటరమణయ్య రాంబాబు, పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎఐఎం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టెడ మురళి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని తెచ్చిపెడుతూ యావత్ భారతదేశంలో ఉన్న ప్రజానీకానికి హక్కులను కల్పించిన, అందించిన భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు అని గుర్తు చేశారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మండలంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణ అధ్యక్షులు, జెడ్‌పి సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డి, ఎంఆర్‌పిస్ నాయకులు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార్లు నాయకులు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పి సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలకు ప్రతిరూపమే జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం విధానాలు అని తెలిపారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ పులాయపల్లి సర్పంచ్ నరసింహా రెడ్డి, కృష్ణారెడ్డి, దారపనేని చెన్నయ్య, వెంగళరెడ్డి, రమణారెడ్డి, జబ్బార్‌భాయ్, దర్వేష్ మొహిద్దీన్, మట్ల రామయ్య, దస్తగిరి అహ్మద్, మట్ల లక్ష్మయ్య, నఖీబ్, మొహమ్మద్ కరీం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే జగనన్న చేతిలో టిడిపి కనిపించకుండా పోయి ఉండేదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిట్రగుంట కూడలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి భారీ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్ర శేఖర్, బత్తుల రవిచంద్ర, గంధం పెంచలయ్య, బహుజన నేత పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక గ్రంథాలయంలో 74వ రాజ్యాంగ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెవివి నాయకులు వేము పెంచలయ్య, ఆమని చిరువెళ్ల సచివాలయ విద్యా సంక్షేమ ఉద్యోగి మాల్యాద్రి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. గ్రంథాలయ భాండాగారి నారాయణరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ముందుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.ఐజాక్ ప్రవీణ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపట్టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపట్టానికి ఘనంగా నివాళి అర్పించారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని అల్లూరులో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు, పప్పు సుధాకర్, ముసలి నరేంద్ర, పొంగులూరి సుధాకర్, దానం మాల్యాద్రి, బంగారయ్య, జడ్డా తిరుపతి, కటికాల ఇజ్రాయిల్, లాలం పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సి.హెచ్.ఉషారాణి ఆదివారం సందర్శించారు. భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆమె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయినులు కళ్యాణి, పద్మ ఉన్నారు.

ఎసిసి ఆధ్వర్యంలో రేపు వ్యాపార అభివృద్ధికి వర్క్‌షాపు

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఔత్సాహికులైన వ్యాపారస్తుల వ్యాపారాలను అభివృద్ధి చేసుకొనేందుకు 28వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు డాక్టరు ఎ.వి.ఎస్ క్రిష్ణమోహన్, ఎస్.వి.రమేష్‌బాబు, ఎన్.బలరామయ్యనాయుడు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కార్యలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ నెల్లూరు విభాగం చైర్మన్ వై.రంగయ్యనాయుడు సూచనల మేరకు నేటి ఆధునిక సాంకేతికత వ్యవస్థకు అనుగుణంగా సామాజిక మాధ్యమాలల్లో ప్రకటనలు చేయడం ద్వారా తమ వ్యాపారాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో అన్న అంశంపై ఈ వర్కషాపు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వర్క్‌షాపుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. చెన్నయ్‌కి చెందిని నిపుణులు ఈ వర్కషాపులో పాల్గొని అవగాహన, శిక్షణ ఇస్తారన్నారు. ఈ వర్కషాపు నగరంలో మినర్వా గ్రాండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నేటి సాయంత్రంలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం, ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను నమోదు చేసుకొనేందుకు ఫోన్ 9399999990 నెంబరును సంప్రదించాలన్నారు.

చింతంరెడ్డి ఇంటిని ముట్టడిస్తాం.. : టిడిపి



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ఎంఎల్ఎ వెంకటరామారావుకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే బసినేనిపల్లి చింతంరెడ్డి సుబ్బారెడ్డి ఇంటిని ముట్టడిస్తామని టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక చెంచల బాబు అతిథిగృహంలో నియోజకవర్గ టిడిపి నేతలు సమావేశమై మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామరామారావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పలు మండలాల టిడిపి నేతలు మాట్లాడుతూ సీతారామపురం వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చూసి రెడ్డి సామాజిక వర్గం సిగ్గుపడుతుందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బొల్లినేని రామారావును నీచమైన పదజాలంతో మాట్లాడడం సబబు కాదన్నారు. తాము పార్టీ సిద్ధాంతాలను పక్కన పెడితే ఎవరూ తట్టుకోలేరని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తమ నాయకుడికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే జరిగేదానికి బాధ్యత వహించాలని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఇలాంటి నాయకులకు చరమగీతం పాడాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బయన్న, ఓబుల్ రెడ్డి, బొజ్జ నరసింహులు, రాజా, చంద్ర, వెంకయ్య, సంధాని, పులి సంధాని, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మాజీ ఎంఎల్ఎ బొల్లేని వెంకట రామారావును విమర్శించే స్థాయి చింతంరెడ్డి సుబ్బారెడ్డిది కాదని టిడిపి మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావుపై సీతారామ పురం వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బొల్లినేని రామారావును స్థాయి మరచి పరుష పదజాలంతో విమర్శించడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా తన తప్పు తెలుసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిక్సిడ్ కాలనీలో 'పల్లెనిద్ర'

ప్రజాశక్తి-దగదర్తి



దగదర్తి గ్రామంలోని మిక్సిడ్ కాలనీలో పల్లినిద్ర కార్యక్రమంలో భాగంగా దగదర్తి ఎంపిపి, మండల వైసిపి కన్వీనార్ తాళ్లూరు వెంకట కృష్ణ ప్రసాద్ నాయుడు కాలనీలోని ప్రజలతో కలిసి కాలనీలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో కాలనీలో తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి ప్రజలతో మమేకమై ఆ స్థలంలోని ప్రజలతో కలిసి నిద్రించారు. కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఒ, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, దగదర్తి సర్పంచ్, వలంటీర్లు, మండలం వైసిపి నాయకులు ఎల్ వి ప్రసాద్ నాయుడు, ఆత్మకూరు గిరినాయుడు, వంటేరు శ్రీనివాసులు, చల్లా.శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, తదితరులున్నారు.